నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 28, ఫిబ్రవరి 2024
పేజీలు: 04

## నూతన మున్సిపల్
# చైర్మన్ ఎవరు?

- ఆశ పడుతున్న జూనియర్‌కు అవకాశం దక్కేనా
- బీఆర్ఎస్‌లో మార్పుకు మేమెందుకు మద్ధతివ్వాలి: కాంగ్రెస్
- అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా.. వీగుతుందా..
- ఆసక్తికరంగా మున్సిపల్ చైర్మన్ రాజకీయం




వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

**వనపర్తి మున్సిపాలిటీ** కొత్త చైర్మన్ ఎవరనేది ఆసక్తిగా మారింది. మున్సిపాలిటీలో 23 మంది బలమున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి సిద్ధమయ్యారు. మొత్తం 23 మందిలో 7 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు తటస్థంగా ఉండడంతో 15మంది బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు కౌన్సిలర్లను సంప్రదించకుండా ఎమ్మెల్యే మెగా రెడ్డి వెంట ఉన్న 8మంది కౌన్సిలర్లు ఒకరు టిడిపి మిగతా 2లో..

## సోనియమ్మ మాటిచ్చారంటే..
# శిలాశాసనం
### ప్రతీ హామీని నెరవేరుస్తాం: సీఎం రేవంత్

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 27:

**ఎవరు ఎంత దుష్ప్రచారం** చేసినా ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేరుస్తుందని తెలంగాణ సీ.ఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభయహస్తం గ్యారెంటీల్లో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాలను రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారని చెప్పారు. సోనియాగాంధీపై విశ్వాసంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడమే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. అందులో భాగంగా ఇవాళ 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించుకుంటున్నామని చెప్పారు. మిగతా 2లో..





## కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 2వేలకు పైగా
# ఉద్యోగాలు

- అర్హతలు ఇవే..

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 27:

కేంద్ర ప్రభుత్వ శాఖల్లోనే పలు విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ మిగతా 2లో..

## చెరువుల సుందరీకరణ పేరిట
# భూకబ్జాలు..

- కబ్జాకు గురైన ప్రాంతాలను పరిశీలించిన బండి..
- కబ్జాదారులపై పంజా విసురుతం..
- ప్రభుత్వ అధికారులకు సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చిన బండి రమేష్..



2వ పేజీలో..

# నూతన మున్సిపల్ చైర్మన్ ఎవరు?

(మొదటిపేజీ తరువాయి..)

కౌన్సిలర్ మద్దతు కూడగట్టి అవిశ్వాసానికి అవకాశం ఇవ్వాలని సోమవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అవిశ్వా స నోటీసు అందజేశారు. దీంతో అవిశ్వా సంపై, కొత్త చైర్మన్ ఎన్నికపై ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో తొలిసారిగా గెలిచిన ఓ జూనియర్ కౌన్సిలర్ తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టేందుకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున నగదు ఇచ్చేందుకు పూనుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నగదు సైతం కేవలం బిఆర్ఎస్ కౌన్సిలర్ లకే ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలుస్తుండడంతో మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ పార్టీకి చెందిన వ్యక్తికి అవకాశం రానప్పుడు తమకు ఎలాంటి చేయూతనివ్వనప్పుడు తామెందుకు మద్దతు ఇవ్వాలని కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడుకుంటుండడం గమనార్హం. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయిలో ఉవ్విల్లూరుతున్న నాయకులు సైతం బిఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరితే తమ పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తుండగా కాంగ్రెస్ లోని ద్వితీయ శ్రేణి నాయకులు ఏ ప్రాతిపదికన బిఆర్ఎస్ పెట్టే అవిశ్వాసానికి మద్దతు ఇచ్చేందుకు ఒప్పించారనే చర్చ జరుగుతుంది. కాంగ్రెస్‌లో మేఘ రెడ్డి గెలుపు కోసం, టికెట్ రావడం కోసం పనిచేసిన వారికి అవకాశం లేకుండా పోతుందని దీంతో బిఆర్ఎస్ కే మేలు జరుగుతుందే తప్ప కాంగ్రెస్ కు ఒరిగేది ఏమీ లేదని లెక్కలేసుకుంటున్నారు. అవిశ్వాస తీర్మానంలో భాగంగా మద్దతిచ్చిన బిఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరూ చివరి వరకు ఒకే మాటపై ఉంటారా అనేది ఆసక్తిగా మారింది. దీనికి తోడు ఎంతోమంది సీనియర్లు ఉన్నప్పటికీ తమలాగే కొత్తగా కౌన్సిలర్ అయిన వ్యక్తికి చైర్మన్ అయ్యేందుకు ఎంతవరకు సహకరిస్తారనేది కౌన్సిలర్లలో ఇప్పటికే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.

### 10 నెలల పదవి కోసం పాకులాట..

వనపర్తి మున్సిపల్ చరిత్రలో సుమారు 35 ఏళ్ల తర్వాత యాదవ కమ్యూనిటీకి చైర్మన్ అవకాశం దక్కింది. లోపాలు, అవినీతి అంశాలు, సమన్వయ లోపం ఎలా ఉన్నా లేక లేక ఎన్నికైన యాదవ కమ్యూనిటీ బిడ్డపై అదే కమ్యూనిటీకి చెందిన కొందరు కౌన్సిలర్లు గుర్రుగా ఉండి అవిశ్వాసానికి అడుగులు వేయడంలో కీలక భూమిక పోషించారు. ఈ నేపథ్యంలో యాదవ కమ్యూనిటీ సమాజమే కాకుండా భిన్న రంగాలకు చెందిన వ్యక్తులు, విద్యావంతులు సైతం కేవలం 10 నెలల పదవి కోసం పాకులాడడం పట్ల ప్రస్తుత చైర్మన్ గట్టు యాదవ్ పై ప్రజల్లో సానుభూతి వ్యక్తం అవుతోంది. ఒక ఉద్యమకారుడిగా తన వంతు పాత్రను పోషించిన వ్యక్తిని తొలగించే ప్రక్రియపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో పాటుగా నాలుగైదు సార్లు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి సమక్షంలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో భాగంగా చైర్మన్ గట్టు యాదవ్ కౌన్సిలర్లను ఆర్థికంగా ఆదుకునేందుకు హామీ ఇచ్చారు. ఈ హామీపై రోజులు గడుస్తుండడంతో కౌన్సిలర్లు పెద్దగా నోర్లు విప్పకపోవడంతో తన ఖజానా ఖాళీ కావొద్దనే ఉద్దేశంతో చైర్మన్ దాటవేసిన వైఖరి సైతం అధికార పార్టీ కౌన్సిలర్లలో రెట్టింపు పట్టుదలకు బీజం వేసి అవిశ్వాస నోటీసు ఇచ్చేవరకు వెళ్ళింది. గట్టు యాదవ్ తన రాజకీయ చతురతను చూపకుండా హామీపై మాట మార్చడమే కొంప ముంచేందుకు దారి తీసింది.

# చెరువుల సుందరీకరణ పేరిట భూకబ్జాలు..



ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్, ఓల్డ్ బోయిన్ పల్లి:

చెరువుల సుందరీ కరణ పేరిట తెలంగాణ ప్రభుత్వంలో భూ కబ్జాలు చేస్తూ, బిఆర్ఎస్ నాయకులు చెరువులను కూడా మాయం చేశారని, వాటిని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ తెలిపారు. మంగళవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని బోయిని చెరువును పరిసర ప్రాంతాలలో జరిగిన భూకబ్జా ప్రాంతాలను, బాలనగర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, స్థానిక కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకుడు దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నల్లోల రాజేందర్, 119 డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, ఇతర ముఖ్య నాయకులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. సుమారు 66 ఎకరాల విస్తీర్ణం గల చెరువును క్రమ క్రమంగా కబ్జాలు చేస్తూ, కొంత భూమిని స్వాహా చేశారని బిఆర్ఎస్ నాయకులు దానికి బాధ్యత వహించాలని బండి రమేష్ అన్నారు. భూమి కబ్జా చేసి ప్లాట్లు చేసి ఇల్లు నిర్మించుకున్న వారి వివరాలు సేకరించి తామే బోయినపల్లి పోలీసులకు, అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. చెరువులను పరిరక్షించేందుకు తాము ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే తాము సహించేది లేదని ఆయన కబ్జాదారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఇరిగేషన్ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి చెరువు కబ్జా వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రెడ్డి, లక్ష్మణ్, శేహింషా, అక్తర్, షాహిద్, ఆనంద్, మూసాపేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, విజయలక్ష్మి, జ్యోతి, వివిధ డివిజన్ ల అధ్యక్షులతో పాటు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరుద్యోగుల నిరసన..



నేటి ఫోకస్ న్యూస్ నాగర్‌కర్నూల్ ప్రతినిధి

**-జయశంకర్ ఫిబ్రవరి 27:** వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పు డు సర్టిఫికెట్స్ స్వీకరించడం లేదని అప్లికేషన్ దారులు నిరసన వ్యక్తం చేశారు దీనికి సంబంధించి జిల్లా డిఎంహె చ్వో సుధాకర్ లాల్‌ను వారు సంప్రదించగా ఎన్నికల కోడ్ అమల్లో ఉందని ఇప్పుడు ఉద్యోగానికి సంబంధించిన సర్టిఫి కెట్స్ తీసుకోకూడదని కలెక్టర్ మాకు ఆదేశాలు ఇచ్చారని అందుకే సర్టిఫికెట్ తీసుకోవడం లేదని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి సుధాకర్ తెలిపారు 24 నుంచి 28వ తారీకు వరకు అప్లికేషన్ గడువు ఉండగా సర్టిఫికెట్ తీసుకోవడం లేదని నిరుద్యోగులు కలెక్టర్ ముందు నిరసనలు వ్యక్తం చేశారు.

# సోనియమ్మ మాట ఇచ్చారంటే అది శిలాశాసనం..

(మొదటిపేజీ తరువాయి..)

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పథకాలను సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. మహిళల కళ్లలో ఆనందం చూడాలనే రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పేదలకు పథకాలు చేరేలా అధికారులు విధి విధానాలు రూపొందించారని చెప్పారు. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ పేదలకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై తండ్రీ కొడుకులు, మామా అల్లుళ్ళు తప్పుడు ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సోనియమ్మ మాట ఇచ్చారంటే అది శిలాశాసనం అన్నారు. సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 2వేలకి పైగా ఉద్యోగాలు..

(మొదటిపేజీ తరువాయి..)

నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్‌లో భాగంగా మొత్తం 2,049 ఖాళీలను భర్తీ చేయనున్నారు. నోటిఫికేషన్‌లో భాగంగా ఏయే విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి.? ఎవరు అర్హులు.? ఎలా దరఖాస్తు చేసుకోవాలి.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

మొత్తం 2,049 పోస్టులకు గాను ఆయా పోస్టుల ఆధారంగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ అర్హత సాధించి ఉండాలి. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఫిబ్రవరి 26వ తేదీన మొదలైన దరఖాస్తుల స్వీకరణ మార్చి 18వ తేదీ వరకు కొనసాగనుంది. ఇక దరఖాస్తుల ఫీజు చెల్లింపునకు మార్చి 19వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. ఒకవేళ అప్లికేషన్స్‌లో ఏమైనా మార్పులు, చేర్పులు చేసుకోవాలనుకుంటే మార్చి 22వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు అవకాశం కల్పించారు.

పోస్టుల ఆధారంగా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వారి వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. కేటగిరీల వారీగా వయో సడలింపు కల్పించారు. ఎస్సీ / ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలు, ఎక్స్‌సర్వీస్‌మెన్‌లకు మూడేళ్లు, దివ్యాంగులకు 10 ఏళ్లు సడలింపు ఇచ్చారు. ఇక దరఖాస్తు ఫీజు విషయానికొస్తే జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.100. ఎస్సీ /ఎస్టీ /దివ్యాంగులు /మహిళలు/ఎక్స్‌సర్వీస్‌మెన్ కేటగిరీకి చెందిన వారికి పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు.

అభ్యర్థులను కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. మే 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలను నిర్వహిస్తారు. ఇక ప్రతీ తప్పుడు సమాధానానికి హాఫ్ మార్క్ కట్ చేస్తారు. పరీక్ష పత్రం విషయానికొస్తే జనరల్ ఇంటెలిజెన్స్ మొత్తం 25 ప్రశ్నలు ఉంటాయి 50 మార్కులు, జనరల్ అవెర్‌నెస్ 25 ప్రశ్నలు ఉంటాయి 50 మార్కులు, క్వాంటిటేటివ్ అపిట్యూడ్ 25 ప్రశ్నలకు 50 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వెజ్ 25 ప్రశ్నలకు గాను 50 మార్కులుగా నిర్ణయించారు.

# సీనియర్ జర్నలిస్టుకు దక్కిన అరుదైన గౌరవం..

- జర్నలిస్ట్ మల్యాల బాలస్వామికి ఎక్సలెన్సీ అవార్డు
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతులమీదుగా అవార్డు స్వీకరణ

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్యాల బాలస్వామికి అరుదైన గౌరవం లభించింది. ఆయనను అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు-2024 కు ఎంపిక చేశారు. అతిథి రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యా మాసపత్రిక ఎడిటర్ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రొఫెసర్లు, వివిధ విద్యాసంస్థల ప్రముఖులు,జర్నలిస్టులకు ఈ అవార్డులను సోమవారం రాత్రి హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ ఆడిటోరియంలో అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ రాందాస్ ల చేతులమీదుగా బాలస్వామి ఈ అవార్డును స్వీకరించారు. సీనియర్ జర్నలిస్టు విభాగంలో "అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు-2024" అందుకోవడం జరిగిందని బాలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తిలో సహచర జర్నలిస్టులు, ఆయన బాల్య మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.



## నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*– ప్రెస్ మీట్ లో గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడిన అంశాలు*



**నల్గొండ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 27 :** గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అల్ టైమ్ అత్యధిక రికార్డ్ స్థాయిలో ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది. గత పదియేండ్లు అత్యధిక వర్షపాతం నమోదు అవ్వడం వలన ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, జలకళ తో నిండు కుండల కనిపించాయి పంటలు సంవృద్ధిగా పండినవి. కానీ ఇప్పుడు దురదృష్టవశాత్తు వర్షాలు లేవు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయి. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి . శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీరులేకపోవడంతో ఆయకట్టు కింద క్రాఫ్ హాలిడేలు ప్రకటించారు. ప్రస్తుతానికి అన్నదాతలు బోర్ల కింద, బావుల కింద వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భజలలు ఎండిపోయాయి. బావులు ఎండిపోయాయి. పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. కావున తెలంగాణ ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 నుండి 20 టీఎంసిల నీటిని తీసుకువచ్చి, ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతున్నాను. కనీసం ఒక్క తడికైనా నీటిని అందించాలని కోరుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడాలి పంటలను కాపాడాలి. మార్చి నెల తర్వాత తెలంగాణలో మంచి నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాధలను ముందుగానే అర్థం చేసుకోవాలి ఆ దిశగా చర్యలు చేపట్టాలి. బి ఆర్ యస్ పార్టీ అధిష్టానం ఎవరికీ పార్టీ టికెట్ ఇచ్చిన వారికి సహకరిస్తాం. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. సమన్వయంతో పని చేస్తే ఫలితాలు వస్తాయి. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుంది. నా కుమారుడు నల్గొండ లేదా భువనగిరి నుండి ఎక్కడ ఇచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటాం.

## ఎస్సై,ఎంపీడీవో ని మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ స్వచ్ఛంద అధ్యక్షులు చెట్టుపోగు నాగరాజు





**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ చింతకాని ఫిబ్రవరి 27:** సబ్ ఇన్స్పెక్టర్గా నూతల బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె నాగుల్ మీరాని మండల ఎంపీడీవో రామయ్యని మర్యాదపూర్వకంగా అంబేద్కర్ స్వచ్ఛంద అధ్యక్షులు చెట్టుపోగు నాగరాజు మర్యాదపూర్వక కలవడం జరిగింది. ఈ చిన్నమండ ఎంపీటీసీ నరపోగు యాకోబు,బొప్పారం మాజీ సర్పంచ్రాంబాబు, మండల సీనియర్ నాయకులు సీతారాములు.. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గుండ్ల రాంబాబు యాదవ సంఘ నాయకులుఆవులు బాబు,వెంకన్న... మైనార్టీ నాయకులు పటన్ షరీఫ్..కె.వి, విజయ్ సురేష్,దితరులు కలవడం జరిగింది.

# వచ్చే వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలి

*జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి*

**నేటి ఫోకస్ న్యూస్, ఖైరతాబాద్:** ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ఖైరతాబాద్ జలమండలి కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గంలో నీటి సమస్య రాకుండా చూడాలని అలాగే ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ డ్రైనేజీ మొదలగు పనులకు సంబంధించిన అన్ని విషయాలను జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చర్చించడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన ఎండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జన్ శేఖర్ మరియు జలమండలి అధికారులు పాల్గొన్నారు



## జాతీయ ఉత్తమ సేవారత్న పురస్కారాల దరఖాస్తులకు ఆహ్వానం

### ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారి ఆధ్వర్యంలో

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఫిబ్రవరి 27:** ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం 3వార్షికోత్సవ సందర్భంగా జాతీయ ఉత్తమ సేవా రత్న పురస్కారాలను ఆల్ ఇండియా ఎన్జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారి సారథ్యంలో అతిరథ మహారథుల సమక్షంలో మార్చి 17 న తెలంగాణ ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో అంగరంగ వైభవంగా అందజేయనున్నారు.కార్యక్రమానికి సినీ రాజకీయ పుర ప్రముఖులు ముఖ్య అతిథులుగా రానుండగా సామాజిక సేవ విద్య వైద్య రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారు .రిజిస్ట్రేషన్ కొరకు లయన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం.. 7702649709 8688315780.

## విజయ సంకల్పయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



*తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు కైవసం చేసుకుంటాము*

*విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి: శ్రీ గణేష్*

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంటామని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి పార్టీ ఇన్ చార్జ్ శ్రీ గణేష్ తెలిపారు. విజయ సంకల్పయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని, మహంకాళి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, శ్రీ గణేష్ లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ కంటోన్మెంట్లో విజయ సంకల్పయాత్ర గురువారం నాడు ప్రారంభమవుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కుష్బూ సుందర్ లు పాల్గొంటారని, బిజెపి పార్టీ నాయకులు, శక్తి కేంద్రం ఇన్ చార్జ్ లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయాలని ఆయన కోరారు. గురువారంనాడు ఉదయం ఎన్ని గంటలకు బోయిన్ పల్లి లోని జివిఆర్ నుండీ సంకల్పయాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరశురామ్, బి.ఎం శ్రీనివాస్ శంకర్, విజయ్ ఆనంద్, సతీష్, నర్సింగ్ రావు, బీజేపీ నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఈనెల 29 తారీఖున ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సాయి సుధీర్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ లో మెగా జాబు మేళ నిర్వహించడం జరుగుతుంది ఈ జాబు మేళాను ఉప్పల్ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు దాదాపు 500 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారు 2000 మందికి ఉపాధి అవకాశం లభిస్తుందని అదేవిధంగా ఇంటర్వ్యూకి వచ్చే అభ్యర్థులందరూ తమ బయోడేటా ఫామ్ పాస్ ఫోటో మరియు డాక్యుమెంట్ తీసుకొని రావాలని కోరారు అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత మెగా జాబు మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని వివిధ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం

*డివిజన్ లో అనేక సమస్యలు ఉన్నాయని తక్షనమే పరిష్కరించాలని విజ్ఞప్తి...*

*బండి రమేష్ కు వినతిపత్రం ఇస్తున్న %ఙణూ% పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్....*



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్, ఓల్డ్ బోయిన్ పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, %ఙణూ% పార్టీ బోయిన్ పల్లి 119వ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్ తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ కు, మహేందర్ వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్ చార్జ్ బండి రమేష్ ప్రత్యేక చొరవ తీసుకొని, జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని స్మశాన వాటికకు అనేక సమస్యలు ఉన్నాయని, బడెగూడ మాదారిసా రోడ్, కుమర బస్తి, యాదవ బస్తి, మరియు వివిధ బస్తి కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలను తక్షణమే నిర్మించాలని, మహేందర్ యాదవ్, బండి రమేష్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మనిషా యాదవ్ తో పాటు ఇతరు నేతలు పాల్గొన్నారు.



# రేషన్ షాపులలో ఈకెవైసీ సమయం పెంచాలి

## గడ్డం విజయ్:బియంపి పార్లమెంట్ ఇంచార్జ్

నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 27 : తాడూరు



మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ రేషన్ షాప్ ల లో ఈ కేవైసీ పెంచాలి బియంపి (బహుజన్ ముక్తి పార్టీ) పార్లమెంట్ ఇంచార్జి గడ్డం విజయ్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 29 వరకు మాత్రమే రేషన్ షాపులో ఈకెవైసీ చేయించుకునే సమయం ఇవ్వడంతో చాలా మంది చిన్న పిల్లలకు వేలి ముద్రలు అప్డేట్ కాకపోవడంతో 2 రోజుల సమయమే ఉండడంతో రేషన్ బందు చేస్తారేమోనని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ దగ్గరకు వెళ్తే అక్కడ ఒకే సెంటర్ ఉండడం మరియు ఎప్పుడూ రద్దీగా ఉండడం వలన చాలా మంది పిల్లల తల్లిదండ్రులు ఈ నెల 29 లోపు మాత్రమే ఉండటం వలన ఆధార్ అప్లోడ్ చేయించుకోలేని వారు రేషన్ బందు చేస్తారేమో అనే భయంతో ఆందోళన చెందుతున్నారు.కావున రేషన్ షాపులలో వేలిముద్రలు తీసుకునే విధానాన్ని ఇంకా 2 నెలల సమయం గడువు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా కొందరు ప్రజలకు సరైన అవగాహన లేక మరియు పనిభారం వలన ఇట్టి విషయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు కావున అందరికీ సరైన అవగాహన కల్పించే ప్రభుత్వం చర్యలు తీసుకుని అందరూ అప్లోడ్ చేయించుకోవడానికి 2 నెలల గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల నాయకులు జెట్టి చంద్రయ్య వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నేడే మార్కండేయ దేవాలయంలో విగ్రహాల మరియు ధ్వజ స్థంభ ప్రతిష్టాపన



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి బామిని రఘుపతి : సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ సెక్షన్( సి ) కమిటీ హాల్ వెనుక, నేటి రోజు శ్రీ మార్కండేయ దేవాలయము కమిటీ సమావేశంలో 28-02-2024 బుధవారం ఉదయము నుంచి ఆవాహిత దేవతల పూజల తర్వాత11.30 గం. లకు శ్రీ మార్కండేయ సహిత శివ పంచాయతన, శిఖర, ధ్వజ స్తంభాలకు యంత్ర స్థాపనతో ప్రతిష్ట. తదుపరి శివపార్వతుల కళ్యాణము. ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడు గౌరవనీయులు కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గము శాసనసభ్యులు గౌరవనీయులు తీగుళ్ల పద్మారావు, అడ్డగుట్ట కార్పొరేటర్ శ్రీమతి లింగాన్ని ప్రసన్నలక్ష్మి, శ్రీనివాస్, ఎం. ఎల్. సి. ఎలగందుల రమణా గారు, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, కత్తుల సుదర్శన్, అఖిలభారత పద్మశాలి మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భామిని రఘుపతి, కమిటీ సభ్యులతోపాటు కత్తుల సుదర్శన్, బొమ్మ నరేంద్ర, కాలేపల్లి రాజు, గుంటక రూప, పోరండ్ల శారద, గుజ్జ విద్య ప్రవీణ్ కుమార్, ,ఆడెపు శ్రీరాములు, బడుగు వీరయ్య, ఉన్న ఎల్లయ్య తదితరులు పాల్గొననున్నారు

# ఘనంగా ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### వారం రోజులపాటు నిష్ట నియమాలతో ప్రత్యేక పూజలు అందుకున్న వెంకన్న



ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనీలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం 22వ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఈ నెల 22వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు ప్రతిరోజు వేదమంత్రాల మధ్య, శాస్త్రపయుక్తంగా భక్తులు పూజలు చేస్తూ ఎంతో కన్నులు విందుగా వేడుకలను నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ జంపన ప్రతాప్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్వామివారిని దర్శించుకుని ఘనంగా పూజలు చేసి దేవుని ఆశీర్వాదం పొందారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల కోలాహలంగా దేవాలయాల పరిసర ప్రాంతాలు మారాయి. ఉదయం 9 గంటలకు మహా పూర్ణహుతి, చక్రస్నానము, శ్రీ పుష్పయాగం, ద్వాదశరాధనలు, ద్వాదశ పరిక్రమాలు, ద్వాదశ ప్రసాదముల ఆరగింపు, నిత్య పూర్ణాహుతి మహాదాశీర్వాదములతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిస్తాయని, ఆలయ కమిటీ చైర్మన్ జంపన ప్రతాప్, ప్రెసిడెంట్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణాన్ని తిలకించేందుకు స్థానిక మహిళలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొంది తేజ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ స్వామి, అర్చకులు దీపక్ స్వామి, శ్రీధర్, ఆలయ ప్రసిడెంట్ నారాయణ, సెక్రెటరీ లక్ష్మణ్, సభ్యులు జగన్నాథం, రాంమోహన్, సాంబశివరావు, నర్సింగ రావు, పెంట రెడ్డి, యాదయ్య, నరేష్ లీడర్ బాబు, ఆత్మనంద్ రెడ్డి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఇన్చార్జిగా కొత్తపల్లి అభి

### జిల్లా కో ఇన్చార్జిగా జోగు శ్రీనివాస్... నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షుడు మల్లేపోగు శ్రీనివాస్ ...



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 27 :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాబు జగజీవన్ రామ్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ టిఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అడక్ కమిటీని ఏర్పాటు చేశారు జిల్లా ఇన్చార్జిగా కొత్తపల్లి అభి కొ ఇన్చార్జిగా జోగు శ్రీనివాసులను ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు మలిదశ పోరాటాలకు సిద్ధం కావాలని విద్య ఉద్యోగం ఉపాధి అవకాశాలు అందరికీ అందే విధంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ పోరాడుతుందని ఆయన అన్నారు మాదిగలకు సమచుత స్థానం పార్లమెంటు ఎన్నికల్లో కల్పించిన పార్టీలకే ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు ఉంటుందని అన్నారు భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జయన్న కృష్ణ శివ శంకర్ మహేష్ రాము తదితరులు పాల్గొన్నారు

# మరణాంతరం భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించాలి

## జల్లి ఉదయ్ కుమార్ యువ రైతు శిరసవాడ



నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి27) : మరణాంతరం నా భౌతికకాయాన్ని రీసెర్చ్ స్కాలర్స్ ఉపయోగాహర్తం మెడికల్ కళాశాలకు ఇవ్వాలని తాడూరు మండలం సిరసవాడ గ్రామానికి చెందిన యువరైతు జల్లి ఉదయ్ కుమార్ తెలిపారు.ఇదే విషయం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మహిత కు అంగీకార పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో శాస్త్రవేత్తలకు అంతుచిక్కని రోగాలు వస్తున్న తరుణంలో సైన్స్ విద్యార్థులు నూతన పరిశోధనల కోసం ఇబ్బందులు పడరాదని నా శరీరాన్ని అప్పగిస్తున్నాను అని తెలిపారు.

గతంలోనూ మా అమ్మ శరీరాన్ని సైతం మెడికల్ కళాశాలకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మెడికల్ కళాశాలలో వినూత్నమైన పరిశోధనలు చేయడానికి విద్యార్థులకే కాదు నిష్ణాతులైన డాక్టర్లకు సైతం భౌతిక కాయం అవసరం ఉంటుందని ఆయన అన్నారు.నా శరీరం విద్యార్థులకు ఏ మేరకు ఉపయోగపడిన ప్రజా సమూహానికి వైద్య పరంగా ఉపయోగపడుతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు.

ఆత్మ పరమాత్మ అని నమ్మే ప్రస్తుత తరుణంలో సాధారణ యువరైతు మరణాంతరం తన శరీరాన్ని ప్రయోగశాల అప్పగించడం వినూత్నమని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.